యీ చల్లని రేయి తిరిగి రానే రాదు

నీ చక్కని మోము చూడ తనివి తీరదు \యీ చల్లని\

ఎవరి కొరకు నా హృదయం ఎదురు చూచునో

తెలియరాదు వలపు గాలి ఏల వీచునో

అందమైన చందమామ చేతికందదు

అందువరకు నా మనసు తృప్తిచెందదు \యీ చల్లని\

మిణుకుమిణుకుమనే కనుల వెర్రి తారలు

అదరి పడెను నా మనసు వేయిసారులు

ఎవరికొరకు ఈ హృదయం ఎదురు చూచునో

తెలిసెనులే వలపు గాలి ఏల వీచునో \యీ చల్లని\

www.telugulyrics.org



Contributed By: Chintalapalli Anantu